ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

ఖైదీలు – **కేంద్ర కారాగారం, నెల్లూరు, యస్.పి.యస్ నెల్లూరు జిల్లా – కొట్టు సుబ్రమణ్యం, ఖైదీ నెంబర్.4788** – పెరోలు (15) రోజులు పొడగింపు - ఉత్తర్వుల మంజూరు చేయడమైనది.

అంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెంబర్. 44 **తేదీ: 17-01- 2020**

ఈ క్రింది వాటిని చూడండి:-

1. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.1021, అంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ:02.12.2019.
2. **కొట్టు సుబ్రమణ్యం, ఖైదీ నెంబర్.4788, కేంద్ర కారాగారం, నెల్లూరు, యస్.పి.యస్ నెల్లూరు జిల్లా** గారి ధరఖాస్తును కిలివేటి సంజీవయ్య, యం.యల్.ఎ, సుల్లూరుపేట నియోజకవర్గం ద్వార. తేదీ:28.12.2019..

-000-

ఉత్తరువు :-

1973, క్రిమినలు ప్రొసీజరు కోడు (1974లో 2వ కేంద్ర చట్టం) లోని 432వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రత్యేక కేసుగా భావించి **ఏ.పి.ప్రిజన్ రూల్స్, 1981 లోని రూల్ 17 మరియు రూల్ 21 ని సడలిస్తూ**, కేంద్ర కారాగారం, నెల్లూరు, యస్.పి.యస్ నెల్లూరు జిల్లా జైలులో వుంచిన **కొట్టు సుబ్రమణ్యం, ఖైదీ నెంబర్.4788**, శిక్ష పడిన ఖైదీకి అమలు చేయాల్సిన శిక్షను పైన పేర్కొన్న **జి.ఓ.ఆర్.టి.నెంబర్.1021, అంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ:02.12.2019** లో మంజూరయిన పెరోలు కాలం ముగిసిన తేదీ నుండి మరి కొంత కాలం అనగా **20.01.2020 నుండి 03.01.2020** వరకు అమలు కాకుండా ఇందుమూలంగా నిలుపుదల చేయడమయినది **మరియు తదుపరి పెరోలు పొడగింపు ఉత్తర్వులు ఇవ్వబడవు.** ఈ నిలుపుదల ఆయన మీద ఎలాంటి ప్రాతికూల నివేదిక లేకుండా వుండడం, తదితర మామూలు నిబంధనలకు లోబడివుండాలి. గడువు తేదీనాడు ఆయన కారాగారానికి రిపోర్టు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

2. పై ఖైదీ, గడువు తేదీనాడు కారాగారానికి వచ్చి తనకు తాను లొంగిపోనియెడల, ఆయనను అరెస్టుచేసి కారాగారానికి పంపవలసినదిగా **సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, యస్.పి.యస్ నెల్లూరు జిల్లా వారిని** ఆదేశించడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట)

కె.ఆర్.యం.కిషోర్ కుమార్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

ఈ క్రింది వారికి:-

సూపరింటెండెంటు ఆఫ్ జైల్స్, కేంద్ర కారాగారం, నెల్లూరు, యస్.పి.యస్ నెల్లూరు జిల్లా.

సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, యస్.పి.యస్ నెల్లూరు జిల్లా

జిల్లా ప్రొబేషను అధికారి, నెల్లూరు, యస్.పి.యస్ నెల్లూరు జిల్లా

జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్, గులాబితోట , దుర్గాపురం,

విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్.

నకలు ప్రతి : కొట్టు సుబ్రమణ్యం, ఖైదీ నెంబర్.4788, పాత హరిజనవాడ

మేనకూరు - గ్రామము, నాయుడుపేట - మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

// ఉత్తరువు ద్వారా పంపడమైనది //

విభాగాదికారి